# 302

"వీటికంటె నన్నెక్కువగా ప్రేమించుచున్నావా" యోహాను 21:15

పల్లవి: ఆది ప్రేమను విడిచి పెట్టితివా
ఓ నాదు ప్రియుడా మాదిరిగా జీవించమానితివా (2)

1. నీవే నా రక్షకుడవనియు దేవుని క్రీస్తుండవనియు
నిశ్చయముగా ఒప్పుకొంటివి స్వంత పనులకు సాగిపోతివా ॥ఆది॥

2. సిలువ మోయుచు యేసు ప్రభుకే కాలమెల్ల సేవచేయుచు
ఎల్ల ప్రజలకు సాక్ష్యమిచ్చుచు వెళ్ళెదనని పలికితివిగా ॥ఆది॥

3. మనుష్య సంగతులను తలంచి మనస్సేచ్ఛలకు లొంగిపోయి
యేసుప్రభుని అనుమానించి ధనమోసంబులో చిక్కుకొంటివి ॥ఆది॥

4. ఏమి తిని త్రాగుచుందునో ఏమి ధరించుదునో యని
నమ్మకత్వము కోల్పోయి అమ్ముకొంటివా నీదు ప్రభుని ॥ఆది॥

5. యేడమిద్దెల పొలము ఆస్తుల పుడమి నికనెన్నో ఘనతలకు
ఇదియే సమయమని తలంచి నీదు ప్రభునెదిరించి పోదువా॥ఆది॥

6. యేసుక్రీస్తుని సేవయందు ఏమి కొదువను చూచియిట్లు
మార్చుకొంటివి నీదునడతను నాధుడేసుడు ఏడ్చుచుండె ॥ఆది॥

7. నీదు దీపము యింక యిలలో ఆరిపోవక ముందెనెరిగి
సాధువై ప్రార్థించు యేసుని ఆది ప్రేమతో సేవ జేయుము ॥ఆది॥